గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 31-12-2021**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-12-31 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-01-01 | 2022-01-02 | 2022-01-03 | 2022-01-04 | 2022-01-05 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 30.0 | 10.0 | 4.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 28.2 | 28.6 | 28.5 | 29.4 | 29.5 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 20.5 | 20.2 | 20.5 | 19.7 | 19.3 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 92 | 92 | 91 | 90 | 92 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 59 | 60 | 58 | 57 | 58 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 7.0 | 7.0 | 6.0 | 6.0 | 5.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 50 | 50 | 50 | 50 | 50 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 7 | 6 | 4 | 3 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 28-29 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 19-21 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుతం రబీ పంటలు విత్తదలుచుకున్న రైతులు ప్రొద్దుతిరుగుడు, జొన్న మరియు ఇతర పశుగ్రాస పంటలు విత్తుకోవచ్చును.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • 15-20 రోజుల వేరుశనగ పంటలో రసం పీల్చు పురుగులు ఆశించి కాండం కుళ్ళు తెగులును వ్యాపింపజేసే అవకాశం వుంది. నివారణగా అంతర్వాహిక కీటక నాశినులైన మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. • విత్తు చేపట్టి 30 రోజులయిన వేరుశనగ పంటలో ఒక ఎకరానికి 9 కిలోల యూరియా చొప్పున పై పాటుగా వేసుకోవాలి. ప్రస్తుతం పూత దశలో ఉన్న పంటలో అంతర కృషి చేపట్టి ఎకరాకు 200 కిలోల జిప్సంను వెదజల్లుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం చెరువు ఆయకట్టు క్రింద డ్రమ్ సీడర్ ద్వారా వరి నాట్లు వేయడానికి అనువైన సమయం. • ప్రస్తుతం కనిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుతున్నందున వరిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా బీమ్ 0.6 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి |
| కంది | • ప్రస్తుతం కందిలో కాయ తొలుచు పురుగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./లీ. (లేదా) క్వినాల్ ఫాస్ 2.0 మి.లీ./లీ. (లేదా) అసిఫేట్ 1.5 గ్రా. లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| నువ్వులు | ప్రస్తుతం నువ్వులు వేసుకోవడానికి సిద్ధపడుతున్న రైతులు వై. ఎల్. ఎం.- 66, వై. ఎల్. ఎం.- 17 మరియు శ్వేత వంటి రకాలను ఎన్నుకొని థైరామ్ (లేక) కాప్టాన్ 3 గ్రా./కిలో విత్తనానికి చొప్పున విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. |
| బ్లాక్ గ్రామ్ | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మినుము పంటలో తెల్ల దోమ ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ట్రైజోఫాస్ @ 1.5 మి.లీ. (లేక) ప్రొఫెనోఫాస్ @ 1.5 మి.లీ. (లేక) డైమీథోయేట్ @ 2 మి.లీ./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అపరాలలో కాయ తొలుచు పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) ఫ్లూబెండమయిడ్ 0.6 గ్రా./లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |
| నేపియర్ బజ్రా | • పశువుల మేతకు సూపర్ నేపియర్ గడ్డి నాట్లు వేసుకోవడానికి అనుకూలం. విత్తదలచిన రైతులు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, తిరుపతి నుంచి విత్తనాలు పొందవచ్చు. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | • పచ్చి పూత దశలో వున్న మామిడి పంటలో ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./లీటరు (లేక) డైమీథోయేట్ 2 మి.లీ. /లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మామిడి పంటలో తేనె మంచు పురుగులు మరియు పక్షి కన్ను తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం ఉంది. నివారణగా లాంబ్డా సైహలోత్రిన్ 1 మి. లీ. + కాంటాఫ్ 2 మి. లీ. /లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | • ప్రస్తుతం టమోట పంటలో అక్కడక్కడా సూది పురుగు ఆశించి ఉన్నందున ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కోరాజెన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |